# ఇద్దరన్నదమ్ములు

పూర్వకాలమున చాలమంది జనులు బంగారమును సంపాదించుటకొఱకు దక్షిణ అమెరికాకు పోవుచుండిరి. స్పెయిన్ నివాసియైన పైజారో అను నాతడు బంగారమును సంపాదించి ధనవంతుడు కావలెనని తానుకూడ దక్షిణ అమెరికాకు బయలుదేరెను. ప్రయాణములో సహాయముకొఱకు తన అన్నయైన అలాంజోను రమ్మని యడిగెను. తాను సంపాదించిన బంగారములో సగమిచ్చెదనని చెప్పెను.

ఈ ప్రయాణమునుండి పైజారోను మరలించుటకై దానిలోని కష్టనష్టములను గురించి చెప్పినను నిష్ప్రయోజనములయ్యెను. అలాంజో తన తమ్మునికి ఒక నీతిని నేర్పుటకై ప్రయాణమునకు కావలసిన సామానులతోను, నౌకరులతోను, రకరకములైన కూరగాయల విత్తనములతోను బయలుదేరెను. పైజారో తన కున్న ఆస్తిని అమ్మివైచి ఒక పెద్దఓడను కొని కావలసిన వస్తువులను సేకరించుకొని ప్రయాణమునకు సిద్ధపడెను.

వారు తమ ప్రయాణమును సుఖముగా సాగించి అమెరికా దేశమును చేరిరి. అప్పుడు అలాంజో తన తమ్మునితో తాను సముద్రపు ఒడ్డుననే తన సేవకులతో ఉందుననియు, ఎప్పుడు పైజారో బంగారమును సంపాదించి తిరిగివచ్చునో అప్పుడే తానుకూడ స్పెయిన్‌కు పైజారుతో బయలుదేరెదనని చెప్పెను.

పైజారో తన అనుచరులతో బంగారముకొఱకు దేశమంతయు తిరిగి బంగారము ఎక్కువగా దొఱకు ప్రదేశమును చేరి తమకు కావలసిన బంగారమును సేకరించుకొనెను. కాని ఈ ప్రయాణములో పైజారో అనుచరులలో చాలమంది ఆకలికి తాళలేక చనిపోయిరి. చివరికి మిగిలిన పైజారో తన అనుచరులతోను, తాను సంపాదించిన బంగారముతోను అలాంజో ఉన్న చోటికి చేరెను.

పైజారో తన అనుచరులతో బంగారమును సంపాదించుటకు వెళ్లగానే అలాంజో తన అనుచరులతో సముద్రమునకు ప్రక్కనున్న భూమిని సారవంతముగా చేసి దానిలో తాను తెచ్చిన కూరగాయల విత్తనములను నాటెను. దీని వలన అలాంజో తమకు కావలసిన ఆహారమును సంపాదించుకొనుచుండెను. తీరికసమయములందు చేపలను పట్టుచు కాలము గడుపుచుండెను. పైజారో వచ్చునప్పటికి అలాంజో తినుటకు కావలసిన ఆహారమును సంపాదించుకొనెను.

అలాంజో, పైజారోను హృదయపూర్వకముగా నాహ్వానించి కుశలప్రశ్నలు వేసెను. అప్పుడు పైజారో, తాను చాల బంగారమును సంపాదించితి ననియు, కాని తాను తన యనుచరులు ఆకలితో బాధ పడుచుంటిమనియు, అందువలన తమ కాహారమునిమ్మని యడిగెను. అలాంజో వెంటనే పైజారోతో తాను ప్రయాణమునకు బయలుదేరు ముందు పైజారోతో చెప్పిన విధముగ పైజారో సంపాదించిన బంగారములో భాగమునకు రాననియు ఒకరి విషయమున ఇంకొకరు జోక్యము కలుగజేసికొనమనియు ఆ విషయమును గుర్తుకు తెచ్చుకొనమని చెప్పి. తాను ఈ యాహారమును చాల శ్రమపడి సంపాదించితినని చెప్పెను. కాని పైజారో కొంచెము బంగారమిచ్చిన యెడల కొంచె మాహార మిత్తునని చెప్పెను. పైజారో తన యన్న నిర్దయ గ్రహించి విధిలేక బంగారమిచ్చి యాహారమును తీసుకొనెను. పైజారో సంపాదించిన బంగారమంతయు ఆహారమును కొనుటకే సరిపోయెను.

అలాంజో తన తమ్మునితో తాము వచ్చిన ఓడలో స్పెయిన్‌కు పోదమని చెప్పగా పైజారో, అలాం

(56-వ పేజీ చూడండి)

★ గూడూరి నాగరాజరావు ★

(12 వ పేజీ తరువాయి)

రెండు నెలలు దాటినా మితాపైకం తప్పే మాచనలైనా కనబడక పోవటాన జ్ఞప్తి కలను రెంటెని వ్రాశారు రామకృష్ణయ్య అవి సక్రమంగానే చేరాయి గమ్యస్థలాన్ని కాని ఈ పత్రాల్లో ప్రత్యేకతేమీ కన్పించనే లేదక్కడ పరిశీలించవలసిన వ్యక్తికి ఆయన కలాటివి పరిపాటైన పత్రాలే గా...టి! ఆ వ్యక్తిమాత్రమేం బాధ్యుడా, రామకృష్ణయ్యగారి లెక్క తేలపోవటానికి, ఆయన కింటి రామకృష్ణయ్యల లెక్కలు లక్షొక్కొంతే రోజుకి అసలు వీళ్ళందరి లెక్కలతోటి పాపం ఆయన ప్రాణం విసుగెత్తిపోతుంది రోజూ వాటికితోడు వ్యక్తిగతంగా వారికున్న బాధలు వారివి ఇదిలా వుండంగా స్వయంగా పోయిచూచి లెక్కలు సరిపెట్టమని మోమాట పెట్టేవాళ్ళ బాధొకటి స్వయంగా వచ్చికూర్చున్న పెద్ద మనిషిని కాదనటం భావ్యం కాదనిపించటం వల్ల వాళ్ల లెక్కలు తేల్చటంతోనే చాలా సమయం వెచ్చింపబడి పోతుంటుం దా వ్యక్తికి ఇక పోస్టులో ముక్కా నీకార్డు వ్రాసేవాళ్ల లెక్కలు తెముల్చటాని కెక్కడ కుదురుతుంది? పాపం అప్పటికే ఆయన రామకృష్ణయ్యగారి లెక్క తేల్చాలనే తీసి కొనేవాడా" అర్జంటు ఫైలు"ను ఏవో అనుమానాలూ అభ్యంతరాలూ కనిపించటం వాటిని గురించి ఆలోచించబోయే సరికి, 'అయ్యగారి కబురూ, "ముందు వారి ఎకౌంటు సెటిల్ చెయ్యమని" ఆ దేశం యువనో వొక వ్యక్తిని చూపిస్తూ! ఈఅడ్డంకులతో రామకృష్ణయ్యగారి లెక్క తెగనిదై పోయింది ఆవ్యక్తి మాత్రమేం చేస్తాడు?"

రామకృష్ణయ్యగారి సహనశక్తి రోజులు గడుస్తున్న కొద్దీ నశించుకు పోతోంది ఆరిపోయిన దీపకాంతిలా, దీనికితోడు తనకు జబ్బు తిరగబెట్టే సూచనలు కన్పించ సాగాయి దాంతో మళ్ళీ భయమావరించు కుంటున్న దాయనను మరో జ్ఞాపికను వ్రాశా రా ఆఫీసరుగారి పేరిట అది జ్ఞాపిక అనే దానికన్నా విజ్ఞాపనం లే బాగుంటుందేమో అది వచ్చిన శైలినిబట్టి అతి దీనంగా, తన అనారోగ్యాన్ని గురించీ, స్వంతయిల్లు కట్టుకోవాలనే సంకల్పాన్ని గురించీకూడా అందులో వ్రాసి, డబ్బందిందే తడవుగా పునాది వేసుకోవాలని ప్రతిరోజూ యెదురు చూస్తున్నాననికూడా వ్రాసుకున్నారు ఇది చూచిన వెంటనే ఆఫీసరు గుమాస్తాని పిలిచి వాడుకు చీవాట్లు పెట్టి సాయంకాలానికి లెక్క తేల్చి తెమ్మన్నారు సాయంకాలానికి రామకృష్ణయ్యగారి కాగితాలన్నీ ఆఫీసరుగారికి అర్జంటు పోస్ట్" లో సమర్పింపబడ్డయ్ కాని, ప్రయోజనంమాత్రం శూన్యం అదేదో భోగట్టా క్రింది ఆఫీసులనుండి వచ్చేదాకా రామకృష్ణయ్యగారి లెక్క తేలదని వ్రాసి పెట్టాడు గుమాస్తా కావలసిన రూల్సన్నీ వుదహరించి ఇక్కడ మనలేక ఆఫీసరు సంతకం చేశాడు కాగితాలమీద 'అతి జరూరు' అని మాత్రం వ్రాసి

రామకృష్ణయ్య ఆరోగ్యస్థితి తిరిగి ఆందోళనకరంగా పరిణమించింది మళ్లీ మంచాన పడ్డారు మళ్లీ భగవంతుణ్ణి ప్రార్థించాడు కలలలో కూడా యింటినే కట్టిస్తున్నాడు జాగ్రదవస్థలో నే కలవరింతలు ప్రారంభమైనాయి "ఆగోడ మందము వొక్క అడుగుంచేచాలు, కిటికీలు మరి కొంచెం యెత్తులో వుండాలి అద్దె భాగానికి ముఖ్యంగా గాలీ వెలుగూ బాగా వచ్చేట్టు చూడండి సిమెంటుదగ్గర లోభం వద్దు సరిగా పాళ్లు కలపండి మరో పదిరోజుల్లో కప్పు పూర్తవుతుంది వెంటనే గృహప్రవేశ ముహూర్తాలున్నాయి ఏదో యీవాళ్లాళ్లూ శ్రమపడితే హాయిగా స్వంతయింట్లో విశ్రాంతి తీసికోవచ్చు లక్ష్మీ!" అంటూ ఏకథోరణిగా మాటాడుతున్నాడు డాక్టరు పక్షిరామమూర్తి "మంచు గడ్డ" తలకుకట్టి మళ్లీవస్తానన్నారు లక్ష్మీదేవమ్మకు మతిపోయినట్టుగా తానేం చేస్తున్నదో తెలియనిస్థితిలో పడిపోయింది రామకృష్ణయ్యకు కొంచెం వుధృతం తగ్గిన వెంటనే "పాసు వచ్చిందా?" అని ప్రశ్నించాడు ఆమె మౌనమే ఆయనకు సమాధానమైంది తిరువాత ఆయన యీలోకంలో నే లేనట్టు కన్పించాడు మర్నాడు ప్రొద్దున డాక్టరదో యింజక్షనిచ్చాడు లక్ష్మీదేవమ్మకు ధైర్యం చెప్పారంత డాక్టరిచ్చిన యింజక్షను వంటనే జవాబిస్తుం నీ యేమో తోచినట్లు వారు చెప్పారు 'పాస్' అని జవాను వో పెద్ద వరిచ్చిపోయాక అందు కున్న రామకృష్ణయ్య స్నేహితుడు, అంతకుముందాయనపనిచేసిన ఆఫీసు హెడ్ గుమాస్తా చించి ప్రావిడెంటుఫండు బిల్లు పదివేలొచ్చాయన్నారు లక్ష్మీదేవమ్మ మనసు బరువు దించినట్లయింది ఈవార్తతో రామకృష్ణయ్య కళ్లు నవ్వుతుండగా, వెయ్యిదేముళ్లకు మొక్కుకుంటూ "ఏమండీ! బిల్లు వచ్చిందండీ! బిల్లు వచ్చిందండీ" అని తట్టింది అప్పుడే స్పృహ వచ్చిన రామకృష్ణయ్య కళ్లంట నీరు కారుస్తూ "బిల్లు వచ్చిందా? పునాది కుపయోగిస్తుందనుకొన్నాను 'సమాధి' కుపయోగిస్తుందనుకోలేదు అంతా దేవుడి దయ లక్ష్మీ!" అన్నారతి నీరసంగా ఆఖరిమాటగా!

లక్ష్మీదేవమ్మ బావురుమంది అంతా అయ్యో అనుకున్నారు

* * *

సమాధికైనా వుపయోగిస్తుందనుకున్నాం అదీచేతికి రాలేదు సక్సెషన్ సర్టిఫికేటు లేందే బిల్లు మారదన్నాడా హెడ్గుమాస్తా కన్నీళ్లు తుడుచుకుంటూ ఊళ్ళో పావలా కొరు దయవల్ల యిన్ని నీళ్లు వదలటానికి వీలైంది రామకృష్ణయ్యకు లక్ష్మీదేవమ్మ గతేమాయని బాధపడ్డ రామకృష్ణయ్య ఆత్మ శాంతికని రామకృష్ణయ్య త్రివ్వించుకున్న నుయ్యి ఆధారంగా చూపాడు భగవంతుడు

* * *

ఏమిటో పాపం ఆఖరికిలా అయింది అన్నాడో సానుభూతిపరుడు లక్ష్మీదేవమ్మ శరీరమగ్నిదేవుని కాహుతౌతుండగా మళ్లీ! 'రెడ్ టేపు' యింత యిదిగా వుండకూడదని నిర్ధారించారు శ్మశాన వైరాగ్యంతో ఉద్యోగులంతా ★

(49-వ పేజీ తరువాయి)

జోను అచ్చటనే వదలివేసి తాను తన యనుచరులతో వెళ్లెదనని చెప్పెను కాని అలాంజో ఈ మాటలకు ఏమి యనుకొనకుండ ధనమువలన బ్రతుకలేమనియు, కాయకష్టమువలన జీవించుటకు వీలగుననియు తెలుపుటకే ఈ విధముగ చేసితినని చెప్పెను

పైజారో తనకు కలిగిన యనుభవమువలన బంగారమును సంపాదించుటకన్న శ్రమించుట గొప్పదని తెలిసికొనెను స్పెయిన్ కు ప్రయాణము చేయుచుండగ దారిలో తన అన్నను బంగారము తీసుకొనమని పైజారో బలవంతము చేయగా అలాంజో దాని కొప్పుకొనక, తాను సుఖముగా జీవించుటకు కావలసిన యాహారమును సంపాదించుకొనగలననియు, తనకు బంగారము అవసరములేదని చెప్పెను ★

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd, by S Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras 1 Editor S Sambhu Prasad